PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

బుధవారం 25, ఫిబ్రవరి 2026 | సంపుటి :01 | సంచిక :5 | పేజీలు :4



## పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

- విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి
- సీఎస్ రామకృష్ణారావు

4



03

## యూరియా యాప్ ను రద్దు చేయాలి

- వెంటనే రద్దు చేసి, షరతుల్లేకుండా ఎరువులు ఇవ్వండి
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

## అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి సమీక్ష



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కాజీపేట ఆర్వోబీ, ఇందిరమ్మ ఇండ్లు, హనుమకొండ కాజీపేట తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలకు స్థలాల గుర్తింపు, బీసీ భవన్ , వెల్ నెస్ సెంటర్ లో వైద్యులు, సిబ్బంది కొరత, ఇతరత్రా అంశాలు, వడ్డేపల్లిలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తదితర అభివృద్ధి పనుల పురోగతి పై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షించారు.

03




# 'వేం²' సముద్రం

- అభివృద్ధిలో దూసుకెళ్తున్న కేసముద్రం
- కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు
- కొత్త మున్సిపాలిటీలో సరికొత్త సంక్షేమం
- సొంత గడ్డపై సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి ఎనలేని మమకారం
- ఇంత జరుగుతున్నా మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ ఎలా?
- ఫలితాలపై కాంగ్రెస్ లో మేధోమథనం
- వేం సొంత ప్రాంతంలో హంగ్ రావడంపై సర్వత్రా చర్చ

## నూతన మున్సిపాలిటీకి వరదలా నిధులు





మానుకోట జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ ఫలితాలు సర్వత్రా చర్చకు దారి తీస్తున్నాయి. సీఎం సలహాదారులు వేం నరేంద రెడ్డి సారథ్యంలో కేసముద్రం ప్రాంతానికి ఇటీవల జరగని మేలంటూ లేదు. ఎన్నడూ లేని విధంగా, మునుపెన్నడూ కనీవిని ఎరగని రీతిలో కేసముద్రంకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వందల కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయి. దీనిలో వేం నరేందర్ రెడ్డి పాత్ర వెలకట్టలేనిది. తన సొంత ప్రాంతంపై ఉన్న మమకారంతోనైనా కావొచ్చు.. అధికారంలో ఉన్నప్పడే నా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆకాంక్షనైనా కావొచ్చు కానీ, మండల ప్రజలకు మాత్రం అన్ని వసతులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎవరూ ఊహించని విధంగా ఫలితాలు రావడంతో అంతర్గతంగా కాంగ్రెస్ లో మేధోమదనం జరుగుతుందని సమాచారం.

—హైదరాబాద్ స్టేట్ బ్యూరో ప్రభాత గమనం :

బుధవారం
25.02.2026
www.prabhatagamanam.com

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక






# ‘వేం’ సముద్రం

- అభివృద్ధిలో దూసుకెళ్తున్న కేసముద్రం
- కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు
- కొత్త మున్సిపాలిటీలో సరికొత్త సంక్షేమం
- సొంత గడ్డపై సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి ఎనలేని మమకారం
- ఇంత జరుగుతున్నా మున్సిపల్ ఎన్నికల్లో హంగ్ ఎలా?
- ఫలితాలపై కాంగ్రెస్ లో మేధోమథనం
- వేం సొంత ప్రాంతంలో హంగ్ రావడంపై సర్వత్రా చర్చ

## నూతన మున్సిపాలిటీకి వరదలా నిధులు

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో ఫిబ్రవరి 24(ప్రభాత గమనం):**

మానుకోట జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ ఫలితాలు సర్వత్రా చర్చకు దారి తీస్తున్నాయి. సీఎం సలహాదారులు వేం నరేంద రెడ్డి సారథ్యంలో కేసముద్రం ప్రాంతానికి ఇటీవల జరగని మేలంటూ లేదు. ఎన్నడూ లేని విధంగా, మునుపెన్నడూ కనీవిని ఎరగని రీతిలో కేసముద్రంకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వందల కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయి. దీనిలో వేం నరేందర్ రెడ్డి పాత్ర వెలకట్టలేనిది. తన సొంత ప్రాంతంపై ఉన్న మమకారంతోనైనా కావొచ్చు.. అధికారంలో ఉన్నప్పుడే నా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలన్న ఆకాంక్షనైనా కావొచ్చు కానీ, మండల ప్రజలకు మాత్రం అన్ని వసతులు అందుబాటులోకి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎవరూ ఊహించని విధంగా ఫలితాలు రావడంతో అంతర్గతంగా కాంగ్రెస్‌లో మేధోమదనం జరుగుతుందని సమాచారం.

### - వేం కృషితో అభివృద్ధి పరుగులు

పుట్టిన ఊరుకు మేలు చేయాలనే ఆలోచనతోనే తాను తిరిగిన నడయాడిన సొంత గడ్డ కేసముద్రంకు వేం నరేందర్ రెడ్డి చేస్తున్న పాత్ర ప్రత్యక్షంగా పరోక్షంగా వెలకట్టలేనిదనే చెప్పాలి. 2014కి ముందు కేసముద్రంకి జరిగిన అభివృద్ధి అంతంత మాత్రమనే చెప్పాలి. 2014 తర్వాత ఏదైనా జరిగిన అభివృద్ధి ఉందా అంటే.. గొప్పగా చెప్పుకోదగ్గవి ఏం లేవనే చెప్పాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. కేసముద్రంకు జరిగిన మేలులో చెరిపినా చెదిరిపోకుండా ఉండే నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలోనే.. ఎన్నోఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మున్సిపాలిటీ సమస్య తీరీ.. కేసముద్రం నూతన మున్సిపాలిగా అతరించింది. అనంతరం... ప్రభుత్వ ఆస్పత్రి విస్తరణ, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, స్థానికంగా రోడ్ల విస్తరణ..విద్యుత్ సబ్ స్టేషన్ల వంటివి మొదలు అనేక సంక్షేమ కార్యక్రమాలు మంజూరు అయ్యాయి. ఇవన్నీ కొన్ని వందల కోట్ల బడ్జెట్‌తో కూడుకున్నవే. ఈ పనులు అన్నీ ప్రస్తుతం కేసముద్రం మండలంలో కొనసాగుతూనే ఉన్నాయి. కాలేజీలు గతేడాది నుంచే ఆర్థిక సంవత్సరం షురూ చేశారు. దీంతో మారుమూల విద్యార్థులకు ఎంతో శ్రేయస్కరంగా ఉంటుంది. పట్టణ విస్తరణ కూడా మండల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. రోడ్ల విస్తరణతో ప్రయాణికులకు, మార్కెట్‌కి వచ్చే రైతులకు ప్రయాణ కష్టాలు దూరం అవుతాయి. ఇవన్నీ సీఎం ప్రభుత్వం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కృషితోనే కేసముద్రంకు మంజూరయ్యాయి అనడడంలో సందేహం లేదు.

### - ఆశ్చర్యకరంగా ఎన్నికల ఫలితాలు

ఇక ఇటీవల కేసముద్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలు మండల ప్రజానీకం మొదలు మానుకోట జిల్లా ప్రజలను తీవ్ర ఆశ్చర్యానికి గురిచేశాయి. మొత్తం మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా అధికార కాంగ్రెస్ 8 వార్డులు, బీఆర్ఎస్ 8 వార్డులను గెలుచుకున్నాయి. దీంతో కేసముద్రం మున్సిపాలిటీ హంగ్ ఏర్పడింది. అయితే ఎట్టకేలకు ఎక్స్ అఫిషియో ఓట్లు వినియోగించి అధికార కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది అనుకుంటే పొరపాటే. కేసముద్రంలో మేజార్టీ స్థానాలు గెలవాల్సిన కాంగ్రెస్ ఎందుకు గెలవలేకపోయిందన్నది ఇప్పుడు ప్రశ్న?, వేం నరేందర్ రెడ్డి కృషి ఎంత మేరకు సఫలీకృతం అయిందన్నది ఇప్పుడు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. కేసముద్రంలో వేం నరేందర్ రెడ్డి తీసుకొచ్చిన అభ్రిద్ధి పనులతో సునాయాసంగా మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలన్నది కాంగ్రెస్ పార్టీ వాదన. మరీ ఈ అంచనా ఎక్కడ విఫలమైందన్నది మండలంలో చర్చగా మారింది. స్థానికంగా పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థుల వైఫల్యమా లేక మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లోపమా.. లేక నిజంగానే రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతనా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### అతి నమ్మకమే నిండా ముంచిందా?

సునాయాసంగా గెలుస్తామనుకున్న కేసముద్రం మున్సిపాలిటీలో హంగ్ రావడానికి కౌన్సిలర్ అభ్యర్థుల ఎంపిక ఒక కారణమైతే స్థానిక నాయకత్వ లోపం కూడా ఒక కారణంగా చెప్పుకుంటున్నారు. గెలుస్తాంలే.. అన్న అతి నమ్మకమే నిండా ముంచిందనే వాదనలు వినిపిస్తున్నాయి. అంతేకాక రాష్ట్రప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో లోకల్ నాయకులు సాధ్యమైనంత వర్క్ చేయలేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అటు వేంపై నమ్మకం ఉన్నా.. లోకల్ లీడర్ల నిర్లక్ష్య వైఖరినే పార్టీలో స్వల్ప ఓటమికి కారణంగా సొంతపార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. లోకల్ నాయకత్వం మారనంత కాలం వేం నరేందర్ రెడ్డి లాంటి వాళ్లు ఐదు వందలు కాదు.. వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేసినా ఫలితాలు ఇలానే ఉండబోతుందనేది మొన్నటి ఫలితాలతో రుజువైంది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం కూడా ఒక కారణంగా తెలుస్తోంది. రైతు బంధు లాంటివి నేటికి రైతులకు పడలేదు. నూతన పింఛన్లు నేటికి పెరగలేదు అవి అమలు కావడం లేదు. ఇలా కొన్ని ప్రజలను, ఓటర్లను ప్రభావితం చేయడంతోనే.. 8 సీట్లకే పరిమితం చేశారని తెలుస్తోంది మొత్తానికి వేం నరేందర్ రెడ్డి లాంటి వాళ్లు.. లోకల్‌గా ఉన్న నేతల వ్యవహారశైలిపై, పార్టీ కార్యక్రమాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వచ్చే జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల వరకు కేడర్‌లో నూతన జవసత్వాలు నింపకపోతే.. మళ్లీ ఇవే ఫలితాలు కేసముద్రం మండల కేంద్రంలో రిపీట్ అవ్వకతప్పదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి ఆ దిశగా అడుగులు పడతాయా లేదా వేచి చూడాల్సిందే మరి....



కొనసాగుతున్న 50 పడకల ఆస్పత్రి భవన నిర్మాణం



కొనసాగుతున్న డిగ్రీ కాలేజీ భవన నిర్మాణ పనులు

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి సమీక్ష



అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కాజీపేట ఆర్వోబీ, ఇందిరమ్మ ఇండ్లు, హనుమకొండ కాజీపేట తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలకు స్థలాల గుర్తింపు, బీసీ భవన్ , వెల్ నెస్ సెంటర్ లో వైద్యులు, సిబ్బంది కొరత, ఇతరత్రా అంశాలు, వడ్డేపల్లిలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తదితర అభివృద్ధి పనుల పురోగతి పై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు కు తెలియజేశారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు చేయాలని, కొత్తగా ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్ కు సూచించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. నిరుపేదలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చిన్న చిన్న కారణాలతో బిల్లులు చెల్లించడం లేదని, అధికారులు బిల్లులు చెల్లింపులు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ, కాజీపేట మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలకు కోసం స్థలాలు గుర్తించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కు ఉన్న అవకాశాలు పరిశీలించాలని డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కడియంకు పిచ్చిలేసింది

- నైతిక విలువ"లుంటే వెంటనే రాజీనామా చేయాలి
- మాజీమంత్రి తాటికొండ రాజయ్య

ప్రభాత గమనం, వరంగల్ : కడియం శ్రీహరికి నైతిక విలువలు ఉంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మాజీమంత్రి తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కడియం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. ఇవాళ ఆయన మాట్లాడుతూ కడియంది నాలుకా.. తాటి మట్ట అని, సభ్య సమాజం సిగ్గుపడేట్లుగా కడియం ప్రవర్తన ఉందన్నారు. ఏం మాట్లాడాలో తోచక పిచ్చి పట్టినట్లు కల్వకుంట్ల కుటుంబం మీద కామెంట్స్ చేస్తున్నాడని ఆయన విమర్శించారు. తెలంగాణలో టీడీపీ పార్టీ భూస్థాపితం అయితే జీవచ్ఛవంలా పడి ఉన్న కడియంను దయతో కేసీఆర్ బీఆర్ఎస్‌లో చేర్చుకున్న విషయం మరవరాదన్నారు. కేసీఆర్ దయతో జీవితంలో ఊహించని విధంగా ఎంపీ, ఎమ్మెల్సీ, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి పదవులు అనుభవించిన కడియం ఇలా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## యూరియా యాప్ ను రద్దు చేయాలి

- వెంటనే రద్దు చేసి, షరతుల్లేకుండా ఎరువులు ఇవ్వండి
- బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

దిశ, తెలంగాణ బ్యూరో: షాపుల్లో అమ్మాల్సిన యూరియాను యాపుల్లోకి తీసుకొచ్చి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. గుండెలు మండి ప్రభుత్వంపై తిరగబడుతున్న అన్నదాత రోదన అర్థమవుతున్నదా సీఎం రేవంత్ అంటూ ఎక్స్ వేదికగా హరీశ్ రావు పోస్ట్ పెట్టారు. యూరియా కోసం రైతులు చెప్పులు లైన్లో పెట్టే నాటి రోజులు తేవడమేనా కాంగ్రెస్ చెప్పిన మార్పు అని నిలదీశారు. నిరక్షరాస్యులు, స్మార్ట్ ఫోన్ లేని లక్షలాది మంది రైతులు యాప్‌ను ఎలా ఉపయోగిస్తారన్న కనీస సోయి ప్రభుత్వానికి లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. యూరియా యాప్‌ను రద్దు చేసి, షరతుల్లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులు జూబ్లీహిల్స్ ప్యాలెస్‌ను ముట్టడించే రోజులు వస్తాయని హెచ్చరించారు. మరోవైపు ఏపీకి నీళ్లు వదిలేందుకే దేవాదుల మోటార్లు బంద్ పెట్టారని ఆరోపించారు. గోదావరిలో ప్రవాహం ఉన్నా ఎందుకు లిఫ్ట్ వాడడం లేదని ప్రశ్నించారు. తక్షణమే అన్ని దేవాదుల మోటార్లు నడపాలని, మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలన్నారు. గోదావరి నదిలో తెలంగాణ హక్కులు కాపాడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫెయిల్ అయిందని దుయ్యబట్టారు.





## జలజక్క మరణం కళారంగానికి తీరని లోటు..

- డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్..

మహబూబాబాద్ ఫిబ్రవరి 24(ప్రభాత గమనం): ఉద్యమగాయని రచయిత్రి జలజక్క అకాల మరణం కళాకుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, క్యాన్సర్ మూలంగా ఆమె మరణించడం, కళాకారుల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని డిపిఆర్వో రాజేంద్రప్రసాద్, సాంస్కృతికసారథి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మంగళవారం మహబూబాబాద్ లోని అమరవీరులస్థూపం వద్ద జలజక్క చిత్రపటం ఎదుట కళాకారులందరితో కలిసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, మెప్మా అధికారిని కళాకారులు కోమిరే వెంకన్న, గడ్డం రాజమౌళి, రవీందర్ గౌడ్, బండ వెంకన్న, ఐలేష్ కుమార్, భరత్, యుగేందర్, పరమేష్, ప్రవీణ్ కుమార్, బిక్షపతి, కవిత,అశ్విని, కీర్తి, కళాకారులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీని నెరవేర్చిన కౌన్సిలర్ తేజస్విని

మహబూబాబాద్ ఫిబ్రవరి 24(ప్రభాత గమనం) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 20 వార్డులో సమస్యల పరిష్కారం కొరకు కౌన్సిలర్ తేజస్విని వార్డులో అధికారులతో కలిసి మంగళవారం నాడు సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం మంగలికాలనిలో ఎన్నికల హామీ మేరకు హనుమాన్ దేవాలయం నిర్మాణం కొరకు అవసరం అయినా మెటీరియల్ ను గుడి నిర్మాణ కమిటీకి అందజేశారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్

కేసముద్రం ఫిబ్రవరి 24(ప్రభాత గమనం): మండలంలోని నారాయణపురం పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను స్థానిక సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్ మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. నేరుగా కూలీలను కలిసి పనుల ప్రాముఖ్యతను వివరించారు. పని ప్రదేశాలలో ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారం గురించి తెలుసుకున్నారు. వీరి వెంట పంచాయతీ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పందుల సురేష్ ఉన్నారు.



బుధవారం
25.02.2026
www.prabhatagamanam.com
ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

# పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

- విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి
- సీఎస్ రామకృష్ణారావు

ప్రభాత గమనం, మహబూబాబాద్ :



రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అలాగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్‌లోని డా. బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా.యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లో కి అనుమతించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాలయం నుంచి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 18 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 4158 మంది, 2వ సంవత్సరం లో 4129 మంది, మొత్తం (8287) మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం తొమ్మిదవ గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలకు 45 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 8157 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. సమావేశంలో ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, (రెవెన్యూ)అనిల్ కుమార్, విజయలక్ష్మీ, డీఈఓ రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, జిల్లా వైద్యాధికారి డా రవి రాథోడ్, ఆర్టీఓ క్రిష్ణవేణి, ఆర్టీసీ డిఎం తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు చారిత్రాత్మకం

- హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు

కేసముద్రం ఫిబ్రవరి 24(ప్రభాత గమనం):



తెలంగాణ హైకోర్టు ఉద్యమకారుల పట్ల ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని ఉద్యమకారులు సంతోషం వ్యక్తం చేశారు. కేసముద్రం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ 8 వారాల్లో ఇవ్వాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండ వెంటనే విధివిధానాలను ప్రకటించి, సంబంధిత జి.వో. విడుదల చేయాలని కోరారు.వీటితో పాటు కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం, అర్హత ఉన్న ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. పిసిసి సభ్యులు గుగులోత్ దస్రూనాయక్ మాట్లాడుతూ...ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి,యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, భట్టు శ్రీనివాస్, శివారపు శ్రీధర్, గంధసిరి సోమన్న, వంగాల అశోక్, పింగిళి శ్రీనివాస్, జనిగల కొమురెల్లి, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి, సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, చుంచు సూరయ్య, కీర్తి సమ్మయ్య, మాందాటి ఆంజనేయులు, గాండ్ల మహేంద్రం పాల్గొన్నారు..

## సిజేరియన్ శాతాన్ని తగ్గించాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్ ఫిబ్రవరి 24(ప్రభాత గమనం): మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ (సి సెక్షన్) ప్రసవాల శాతాన్ని తగ్గించే దిశగా, పిసిపియన్ డిటి చట్టం అమలు పైన కీలక సమీక్ష సమావేశం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో, అధ్యక్షతన జరిగింది.జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాల శాతాన్ని, పి సి పి యన్ డి టి చట్టం అమలు పైన సమీక్షించారు.ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ జిల్లా లోని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిల లో జరుగుతున్న సి సెక్షన్ ప్రసవాలు, పిసిపియన్ డిటి చట్టం ప్రకారం తీసుకుంటున్న చర్యల పైన ప్రారంభ ఉపన్యాసం చేశారు.జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...అవసరమైన సందర్భాల్లో మాత్రమే సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించాలని, సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు.గర్భిణీల ఆరోగ్యం, శిశువుల భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.అలాగే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, గర్భిణీలకు సరైన కౌన్సెలింగ్ అందించి, వైద్యపరమైన కారణాలు ఉన్నప్పుడే సిజేరియన్ చేయాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు సిజేరియన్ రేటును నియంత్రణలో ఉంచి, పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని సూచించారు.పిసిపియన్ డిటి చట్టం ప్రకారం జిల్లా లోని స్కానింగ్ సెంటర్ లను తరుచు గా తనిఖీలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారి పైన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లాలో ఆడ పిల్లల నిష్పత్తిని పెంచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ కోఆర్డినేటర్ డాక్టర్ చింత రమేశ్,ఐయంఏ అధ్యక్షుడు డాక్టర్ జగదీశ్వర్, తొర్రూరు అధ్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి సంబంధిత విభాగాల అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.



## ఓడినా.. గెలిచినా ప్రజాక్షేత్రంలోనే ఉంటాం..

- సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి రెడ్డి

మహబూబాబాద్ ఫిబ్రవరి 24(ప్రభాత గమనం): మంగళవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశం మామిళ్ల సాంబలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ..ఏడు స్థానాల్లో పోటీ చేసి మూడింట్లో గెలిచి అతి స్వల్ప తేడాతో నాలుగు వార్డులు ఓటమి చెందిన సిపిఐ పార్టీ ఓడిన గెలిచిన ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చివరి నిమిషంలో సిపిఐ గొంతు కోసి రాక్షసానందం పొందిన యుద్ధంలో సిపిఐ మూడు వార్డులు గెలిచి తమ సత్తా నిరూపించిందన్నారు. ప్రజాక్షేత్రంలో మున్సిపాలిటీలో ప్రజల కోసం సిపిఐ కౌన్సిలర్లు సిపిఐ శ్రేణులు పోరాటం చేస్తూనే ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో సిపిఐ పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచిన ప్రజలందరికీ బి అజయ్ సారధి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు రేషపల్లి నవీన్, నర్రా సంధ్య, శ్రావణ్ ,పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న,మామిళ్ల సాంబలక్ష్మి , వీరవెల్లి రవి , ఎండి ఫాతిమా, నాగేల్లి యాకమ్మ, మహమూద్, కేదాసు రమేశ్ మేక వీరన్న పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కేసముద్రం ఫిబ్రవరి 24(ప్రభాత గమనం):

కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని తులస్య తండాకు చెందిన గుగులోత్ రుక్మీ అనే మహిళ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి లో ఉండగా, ఈ విషయం స్థానిక సర్పంచ్ ధరావత్ యమున సుమన్ నాయక్,మాజీ ఎంపీటీసి ధరావత్ రవి నాయక్ లు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,42,500 మంజూరు అయ్యేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆ చెక్కును మంగళవారం నాడు స్థానిక సర్పంచ్ యమున సుమన్ నాయక్,మాజీ ఎంపీటీసి రవి నాయక్ లు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ లచ్చు,గుగులోత్ దేవా,శ్రీనాథ్ లు పాల్గొన్నారు.